"మధురమైన పిల్లలూ - పావనంగా తయారయ్యేందుకు ఒకటేమో స్మృతి బలము, ఇంకొకటి శిక్షల బలము, మీరు స్మృతి బలముతో పావనముగా అయి ఉన్నత పదవిని పొందాలి"

ప్రశ్న:- బాబా ఆత్మిక సర్జన్, వారు మీకు ఏ ధైర్యాన్ని ఇవ్వడానికి వచ్చారు?

జవాబు:- ఏ విధంగా ఆ సర్జన్ - ఇప్పుడిక అనారోగ్యం నయమైపోతుంది అని రోగగ్రస్థునికి ధైర్యాన్ని ఇస్తారో, అలాగే ఆత్మిక సర్జన్ కూడా పిల్లలైన మీకు ధైర్యాన్ని ఇస్తారు - పిల్లలూ, మీరు మాయ రోగాలకు భయపడకండి, సర్జన్ మందు ఇచ్చినప్పుడు ఈ రోగాలన్నీ బయటకొస్తాయి, ఏ ఆలోచనలైతే అజ్ఞానంలో కూడా వచ్చి ఉండవో, అవి వస్తాయి. కానీ మీరు అన్నింటినీ సహనం చేయాలి. కొంచెం కష్టపడండి, మీ సుఖమయమైన రోజులు ఇప్పుడిక వచ్చేసినట్లే.

ఓం శాంతి. ఇప్పుడు తండ్రి వచ్చారు అన్న సందేశాన్ని మీరు అందరికీ చేర్చాలి అని అనంతమైన తండ్రి పిల్లలందరికీ అర్థం చేయిస్తున్నారు. తండ్రి ఓదార్పును ఇస్తున్నారు ఎందుకంటే భక్తి మార్గములో - బాబా, మీరు రండి, విముక్తులుగా చేయండి, దుఃఖాల నుండి విడిపించండి అని పిలుస్తారు. కావున తండ్రి - ఇంకా కొద్ది రోజులు మాత్రమే ఉన్నాయి అంటూ ఓదార్పును ఇస్తున్నారు. ఎవరి రోగమైనా నయమయ్యే స్థితిలో ఉన్నప్పుడు ఇప్పుడిక నయమైపోతుంది అని అంటారు. ఈ ఛీ-ఛీ ప్రపంచములో ఇంకా కొద్ది రోజులు మాత్రమే ఉన్నాయి, మళ్ళీ మేము కొత్త ప్రపంచములోకి వెళ్తాము అని పిల్లలు కూడా భావిస్తారు. దాని కొరకు మనం యోగ్యులుగా అవ్వాలి, ఇక తర్వాత మిమ్మల్ని ఏ విధమైన రోగాలు విసిగించవు. బాబా ఓదార్పును అందిస్తూ, ఇప్పుడు కొంచెం కష్టపడండి అని అంటున్నారు. ఈ విధముగా ఓదార్పును ఇచ్చేవారు ఇంకెవ్వరూ లేరు. మీరే తమోప్రధానముగా అయిపోయారు. ఇప్పుడు తండ్రి మిమ్మల్ని మళ్ళీ సతోప్రధానముగా తయారుచేయడానికి వచ్చారు. ఇప్పుడు ఆత్మలందరూ పవిత్రముగా అయిపోతారు - అయితే కొందరు యోగ బలముతో అవుతారు, కొందరు శిక్షల బలముతో అవుతారు. శిక్షల బలము కూడా ఉంటుంది కదా. ఎవరైతే శిక్షలతో పవిత్రముగా అవుతారో, వారి పదవి తగ్గిపోతుంది. పిల్లలైన మీకు శ్రీమతము లభిస్తూ ఉంటుంది. తండ్రి అంటారు, నన్నొక్కరినే స్మృతి చేయండి, మీ పాపాలన్నీ భస్మమైపోతాయి. ఒకవేళ స్మృతి చేయకపోతే పాపాలు 100 రెట్లు అయిపోతాయి, ఎందుకంటే మీరు పాపాత్ములుగా అయి నన్ను నిందింపజేస్తారు. మనుష్యులు అంటారు - వీరు అసురీ నడవడికను చూపిస్తున్నారు, ఈశ్వరుడు వీరికి ఇటువంటి మతాన్ని ఇస్తున్నారా! హెచ్చుతగ్గులు కూడా అవుతూ ఉంటాయి కదా. పిల్లలు ఓడిపోతారు కూడా. మంచి-మంచి పిల్లలు కూడా ఓడిపోతారు. అందుకే పాపాలు అంతమవ్వనే అవ్వవు. అప్పుడిక అనుభవించవలసి ఉంటుంది కూడా. ఇది చాలా ఛీ-ఛీ ప్రపంచము, ఇందులో అన్నీ జరుగుతూ ఉంటాయి. బాబా, మీరు వచ్చి మాకు భవిష్య కొత్త ప్రపంచము కొరకు దారిని చూపించండి అని బాబాను పిలుస్తారు. బాబాకు తెలుసు - అటువైపు పాత ప్రపంచము ఉంది, ఇటువైపు కొత్త ప్రపంచము ఉంది. మీరు నావ వంటివారు. ఇప్పుడు మీరు పురుషోత్తములుగా తయారయ్యేందుకు ముందుకు వెళ్తున్నారు, ఈ పాత ప్రపంచము నుండి మీ లంగరు ఎత్తివేయబడింది, కావున ఎక్కడికైతే వెళ్తున్నారో ఇక ఆ ఇంటినే స్మృతి చేయాలి. తండ్రి అన్నారు - నన్ను స్మృతి చేయడం ద్వారా మీ తుప్పు వదులుతుంది. అయితే యోగబలము ద్వారానైనా లేక శిక్షల ద్వారానైనా, ప్రతి ఆత్మా పవిత్రముగా తప్పకుండా అవ్వాలి. పవిత్రముగా అవ్వకుండా తిరిగి అయితే ఎవ్వరూ వెళ్ళలేరు. అందరికీ తమ-తమ పాత్ర లభించి ఉంది. ఇది మీ అంతిమ జన్మ అని తండ్రి అంటారు. మనుష్యులేమో, కలియుగము ఇంకా బాల్యములో ఉంది అని అంటారు, అంటే మనుష్యులు ఇప్పుడు ఇంతకన్నా ఎక్కువ దుఃఖితులుగా అవుతారని అర్థము. ఈ దుఃఖధామము ఇప్పుడు అంతమవ్వనున్నదని సంగమయుగీ బ్రాహ్మణులైన మీరు భావిస్తారు. తండ్రి ఓదార్పును ఇస్తారు. కల్పపూర్వము తండ్రి చెప్పారు - నన్నొక్కరినే స్మృతి చేయండి, నన్ను స్మృతి చేయడం ద్వారా పాపాల తుప్పు వదిలిపోతుంది. నేను ఈ గ్యారంటీని ఇస్తాను. కలియుగ వినాశనం తప్పకుండా జరుగనున్నది మరియు సత్యయుగము కూడా తప్పకుండా రానున్నది అని కూడా అర్థం చేయిస్తారు. పాలన లభిస్తుంది, పిల్లలకు నిశ్చయము కూడా ఉంది. కానీ స్మృతి నిలువని కారణముగా ఏదో ఒక వికర్మను చేసేస్తారు. బాబా, క్రోధము వచ్చేస్తుంది అని అంటారు. దీనిని కూడా భూతము అనే అంటారు. ఈ రావణ రాజ్యములో ఈ ఐదు భూతాలూ దుఃఖమునిస్తాయి. ఈ చివరిలోని లెక్కాచారాలను కూడా తీర్చుకోవాలి. ఎవరినైతే ఇంతకుముందు ఎప్పుడూ కామ వికారము విసిగించేది కాదో, వారికి కూడా ఆ రోగము ఇమర్జ్ అవుతుంది. ఏమంటారంటే - ఇంతకుముందైతే ఇటువంటి వికల్పాలు ఎప్పుడూ రాలేదు, ఇప్పుడు ఎందుకు విసిగిస్తున్నాయి? ఇది జ్ఞానము కదా. జ్ఞానము మొత్తం

రోగమంతటినీ బయటకు తీస్తుంది. భక్తి మొత్తం రోగమంతటినీ బయటకు తీయదు. ఇది అశుద్ధ, వికారీ ప్రపంచము, ఇందులో 100 శాతం అశుద్ధత ఉంది. 100 శాతం పతితము నుండి 100 శాతం పావనముగా అవ్వాలి. 100 శాతం భ్రష్టాచారీ నుండి 100 శాతం పావన శ్రేష్ఠాచారీ ప్రపంచముగా అవ్వనున్నది.

తండ్రి అంటారు, నేను పిల్లలైన మిమ్మల్ని శాంతిధామానికి, సుఖధామానికి తీసుకువెళ్ళడానికి వచ్చాను, మీరు నన్ను స్మృతి చేయండి మరియు సృష్టి చక్రాన్ని తిప్పండి. ఏ విధమైన వికర్మలనూ చేయకండి. ఏ గుణాలైతే ఈ దేవతలలో ఉన్నాయో, అటువంటి గుణాలను ధారణ చేయాలి. బాబా ఎటువంటి కష్టాన్ని ఇవ్వరు. కొన్ని-కొన్ని ఇళ్ళలో అశుద్ధ ఆత్మ ఉన్నట్లయితే, అది నిప్పు అంటించేస్తుంది, ఎంతో నష్టపరుస్తుంది. ఈ సమయములో మనుష్యులే అంత అశుద్ధముగా ఉన్నారు కదా. స్థూలములో కూడా కర్మభోగము ఉంటుంది. ఆత్మలు ఒకరికొకరు శరీరము ద్వారా దుఃఖాన్ని ఇచ్చుకుంటాయి, శరీరము లేకపోయినా కానీ దుఃఖాన్ని ఇస్తాయి. పిల్లలు చూసారు - దేనినైతే ఘోస్ట్ (దెయ్యము) అని అంటారో అది తెల్లని నీడ వలె కనిపిస్తుంది. కానీ వాటి గురించి ఆలోచించవలసిన అవసరమేమీ లేదు. మీరు ఎంతగా తండ్రిని స్మృతి చేస్తారో, అంతగా ఇవన్నీ అంతమైపోతాయి. ఇది కూడా లెక్కాచారమే కదా.

మేము పవిత్రముగా ఉండాలనుకుంటున్నాము అని ఇంట్లో కుమార్తెలు అంటారు. ఈ విధంగా ఆత్మయే అంటుంది మరియు ఎవరిలోనైతే జ్ఞానము ఉండదో వారు, పవిత్రముగా అవ్వకండి అని అంటారు. అప్పుడు గొడవ జరుగుతుంది. ఎంత హంగామా జరుగుతుంది. ఇప్పుడు మీరు పవిత్ర ఆత్మలుగా అవుతున్నారు. అవి అపవిత్రమైనవి, అందుకే దుఃఖమునిస్తాయి. అవి కూడా ఆత్మలే కదా. వాటిని అశుద్ధ ఆత్మలు అని అంటారు. శరీరము ద్వారా కూడా, అలాగే శరీరము లేకుండా కూడా దుఃఖాన్ని ఇస్తాయి. జ్ఞానమైతే సహజమైనది. స్వదర్శన చక్రధారులుగా అవ్వాలి. ఇకపోతే ముఖ్యమైనది పవిత్రతా విషయము. దీని కొరకు తండ్రిని సంతోషముగా స్మృతి చేయాలి. రావణుడిని ఈవిల్ అని అంటారు కదా. ఈ సమయములో ఈ ప్రపంచమే ఈవిల్ (అసురీ)గా ఉంది. ఒకరి నుండి ఒకరు అనేక రకాల దుఃఖాలను పొందుతూ ఉంటారు. ఈవిల్ అని పతితులను అంటారు. పతిత ఆత్మలో కూడా పంచ వికారాలు అనేక రకాలుగా ఉంటాయి. కొందరిలో వికారాల అలవాటు, కొందరిలో క్రోధము యొక్క అలవాటు, కొందరిలో విసిగించే అలవాటు, కొందరిలో నష్టపరిచే అలవాటు ఉంటుంది. ఎవరిలోనైనా వికారాల అలవాటు ఉన్నట్లయితే వికారాలు లభించని కారణముగా క్రోధములోకి వచ్చి ఎంతో కొడుతూ ఉంటారు కూడా. ఈ ప్రపంచమే ఇలా ఉంది. కావున తండ్రి వచ్చి ఓదార్పును ఇస్తున్నారు - హే ఆత్మలూ, పిల్లలూ - ఓర్పు వహించండి, నన్ను స్మృతి చేస్తూ ఉండండి మరియు దైవీ గుణాలను కూడా ధారణ చేయండి అని అంటారు. వ్యాపారాలు మొదలైనవి చేయకండి అని కూడా ఏమీ అనరు. ఏ విధముగా మిలట్రీ వారు యుద్ధాలకు వెళ్ళవలసినప్పుడు వారికి కూడా - శివబాబా స్మృతిలో ఉండండి అని చెప్పడం జరుగుతుంది. గీతలోని పదాలను తీసుకుని వారు - మేము యుద్ధ మైదానములో మరణిస్తే స్వర్గములోకి వెళ్తాము అని భావిస్తారు, అందుకే సంతోషముగా యుద్ధానికి వెళ్తారు, కానీ అటువంటి విషయమేదీ లేదు. బాబా అంటారు, మీరు స్వర్గములోకి వెళ్ళగలరు, కానీ కేవలం శివబాబాను స్మృతి చేయండి. స్మృతి అనేది ఒక్క శివబాబానే చేయాలి, అప్పుడు స్వర్గములోకి తప్పకుండా వెళ్తారు. ఎవరు వచ్చినా, వారు మళ్ళీ వెళ్ళి పతితులుగా అయినా కూడా స్వర్గములోకి అయితే తప్పకుండా వస్తారు. శిక్షలను అనుభవించి పావనులుగా అయి మళ్ళీ తప్పకుండా వస్తారు. తండ్రి దయార్ధ హృదయుడు కదా. తండ్రి అర్థం చేయిస్తున్నారు - ఏ వికర్మలూ చేయకుండా ఉంటే వికర్మాజీతులుగా అవుతారు. ఈ లక్ష్మీ-నారాయణులు వికర్మాజీతులు కదా. మళ్ళీ రావణ రాజ్యంలో వికర్మలు చేసేవారిగా అయిపోతారు. విక్రమ కాలము ప్రారంభమవుతుంది కదా. మనుష్యులకైతే ఏమీ తెలియదు. ఈ లక్ష్మీ-నారాయణులు వికర్మాజీతులుగా అయ్యారని పిల్లలైన మీకు ఇప్పుడు తెలుసు. వికర్మాజీతులు నంబర్ వన్ అని అంటారు. మళ్ళీ 2,500 సంవత్సరాల తర్వాత విక్రమ కాలము ప్రారంభమవుతుంది. మోహాజీత్ రాజు కథ ఉంది కదా. తండ్రి అంటారు, నష్టోమోహులుగా అవ్వండి. నన్నొక్కరినే స్మృతి చేసినట్లయితే పాపాలు అంతమవుతాయి. 2,500 సంవత్సరాలలో ఏ పాపాలైతే జరిగాయో వాటి నుండి 50-60 సంవత్సరాలలో మీరు స్వయాన్ని సతోప్రధానముగా తయారుచేసుకోవచ్చు. ఒకవేళ యోగబలము లేకపోతే, నంబర్ వెనుకకు వెళ్ళిపోతుంది. మాల అయితే చాలా పెద్దది. భారత్ యొక్క మాల ప్రత్యేకమైనది. దానిపైనే మొత్తం ఆట అంతా తయారై ఉంది. ఇందులో ముఖ్యమైనది స్మృతియాత్ర, ఇంకే విధమైన కష్టమూ లేదు. భక్తిలోనైతే అనేకులతో బుద్ధియోగాన్ని జోడిస్తారు. ఇదంతా రచన. రచన యొక్క స్మృతి ద్వారా ఎవరి కళ్యాణమూ జరగదు. తండ్రి అంటారు, ఎవ్వరినీ స్మృ తి చేయకండి. ఏ విధముగా భక్తి మార్గములో మీరు మొదట కేవలం భక్తి చేసేవారో, అలా ఇప్పుడు చివరిలో కూడా నన్నొక్కరినే స్మృతి చేయండి. తండ్రి ఎంత స్పష్టంగా అర్థం చేయిస్తున్నారు. ఇంతకుముందు ఇవేమైనా తెలుసా. ఇప్పుడు మీకు జ్ఞానము లభించింది. తండ్రి అంటారు, ఇతర

సాంగత్యాలను తెంచి ఒక్కరితోనే సాంగత్యాన్ని జోడించినట్లయితే యోగాగ్నితో మీ పాపాలు భస్మమైపోతాయి. పాపాలైతే ఎన్నో చేస్తూ వచ్చారు. కామ వికారములోకి వెళ్ళారు. ఒకరికొకరు ఆదిమధ్యాంతాలు దుఃఖమునిస్తూ వచ్చారు. ముఖ్యమైన విషయము కామ ఖడ్గానికి సంబంధించినది. ఇది కూడా డ్రామా కదా. ఇటువంటి డ్రామా ఎందుకు తయారయ్యింది? అని కూడా అనరు. ఇది అనాది ఆట. ఇందులో నా పాత్ర కూడా ఉంది. డ్రామా ఎప్పుడు తయారయ్యింది, ఎప్పుడు పూర్తవుతుంది - ఇది కూడా చెప్పలేము. ఆత్మలో ఈ పాత్ర నిండి ఉంది. ఆత్మ రూపీ ప్లేట్ ఏదైతే ఉందో అది ఎప్పుడూ అరిగిపోదు. ఆత్మా అవినాశీ, అందులోని పాత్ర కూడా అవినాశీ. డ్రామాను కూడా అవినాశీ అని అనడం జరుగుతుంది. తండ్రి, ఎవరైతే పునర్జన్మలలోకి రారో, వారే వచ్చి అన్ని రహస్యాలను అర్థం చేయిస్తారు. సృష్టి ఆదిమధ్యాంతాల రహస్యాన్ని ఇంకెవ్వరూ అర్థం చేయించలేరు. తండ్రి కర్తవ్యము గురించి, అలాగే ఆత్మను గురించి ఏమీ తెలియదు. ఈ సృష్టి చక్రము తిరుగుతూనే ఉంటుంది.

ఇప్పుడు ఇది పురుషోత్తమ సంగమయుగము, ఇందులో మనుష్యమాత్రులందరూ ఉత్తమ పురుషులుగా అవుతారు. శాంతిధామములో ఆత్మలందరూ పవిత్రముగా, ఉత్తములుగా అవుతారు. శాంతిధామము పావనమైనది కదా. కొత్త ప్రపంచము కూడా పవిత్రమైనదే. అక్కడ శాంతి అయితే ఉండనే ఉంటుంది, మళ్ళీ శరీరము లభించడముతో పాత్రను అభినయిస్తారు. ప్రతి ఒక్కరికీ పాత్ర లభించి ఉంది అని మనకు తెలుసు. అది మన ఇల్లు, అక్కడ శాంతిలో ఉంటారు. ఇక్కడైతే పాత్రను అభినయించాలి. ఇప్పుడు తండ్రి అంటారు, భక్తి మార్గములో మీరు నాకు అవ్యభిచారీ పూజ చేసారు. అప్పుడు దుఃఖితులుగా లేరు. ఇప్పుడు వ్యభిచారీ భక్తిలోకి రావడంతో మీరు దుఃఖితులుగా అయిపోయారు. దైవీ గుణాలను ధారణ చేయండి అని ఇప్పుడు తండ్రి అంటున్నారు, అయినా కానీ అసురీ గుణాలు ఎందుకు ఉన్నాయి? మీరు వచ్చి మమ్మల్ని పావనముగా తయారుచేయండి అని తండ్రిని పిలిచారు. మరి పతితులుగా ఎందుకు అవుతారు? అందులోనూ విశేషముగా కామాన్ని తప్పకుండా జయించాలి, తద్వారా మీరు జగత్ జీతులుగా అవుతారు. మనుష్యులు భగవంతుని గురించి - నీవే పూజ్యునివి, నీవే పూజారివి అని అంటారు. అనగా వారిని కిందకు తీసుకువస్తున్నారు. ఇటువంటి పాపాలు చేస్తూ, చేస్తూ మహా వికారీ ప్రపంచముగా అయిపోతుంది. గరుడ పురాణములో కూడా రౌరవ నరకము అని అంటారు, అక్కడ తేళ్ళు, జెర్రులు అన్నీ కుడుతూ ఉంటాయని అంటారు. శాస్త్రాలలో ఏవేవో చూపించారు. తండ్రి ఇది కూడా అర్థం చేయించారు - ఈ శాస్త్రాలు మొదలైనవన్నీ భక్తి మార్గానికి చెందినవి, వీటి ద్వారా నన్ను ఎవ్వరూ కలుసుకోలేరు, ఇంకా తమోప్రధానముగా అయిపోయారు, అందుకే వచ్చి పావనముగా తయారుచేయండి అని నన్ను పిలుస్తారు అనగా పతితులుగా ఉన్నట్లే కదా. మనుష్యులు ఏమీ అర్థం చేసుకోరు. నిశ్చయబుద్ధి కలవారు ఎవరైతే ఉంటారో, వారు విజయులుగా అవుతారు. రావణుడిపై విజయాన్ని పొంది రామ రాజ్యములోకి వచ్చేస్తారు. కామముపై విజయాన్ని పొందండి అని తండ్రి అంటారు, ఈ విషయములోనే గొడవలు జరుగుతాయి. అమృతాన్ని వదిలి విషాన్ని ఎందుకు తీసుకుంటున్నారు? అని గానం చేస్తారు. అమృతం అన్న పేరును విని గోముఖము నుండి అమృతం వెలువడుతుంది అని భావిస్తారు. అరే, గంగా జలాన్ని అమృతము అనేమైనా అంటారా. ఇది జ్ఞానామృత విషయము. స్త్రీ తన పతి పాదాలను కడిగి తాగుతుంది, దానిని కూడా అమృతముగా భావిస్తారు. ఒకవేళ అది అమృతమైనట్లయితే మరి వజ్ర సమానముగా అవ్వాలి కదా. ఇక్కడ తండ్రి జ్ఞానాన్ని ఇస్తున్నారు, దీని ద్వారా మీరు వజ్రతుల్యముగా అవుతారు. నీటి యొక్క పేరును ఎంత ప్రసిద్ధము చేసారు. మీరు జ్ఞానామృతాన్ని త్రాగిస్తారు, వారు నీటిని త్రాగిస్తారు. బ్రాహ్మణులైన మీ గురించి ఎవ్వరికీ తెలియదు. వారు కౌరవులు, పాండవులు అని అంటారు కానీ పాండవులను బ్రాహ్మణులుగా భావించరు. పాండవులను బ్రాహ్మణులుగా భావించేందుకు అసలు గీతలో అటువంటి పదాలే లేవు. తండ్రి కూర్చొని అన్ని శాస్త్రాల సారాన్ని అర్థం చేయిస్తారు. తండ్రి పిల్లలకు చెప్తారు -శాస్త్రాలలో ఏదైతే చదివారో మరియు ఏదైతే నేను వినిపిస్తున్నానో, దానిని మీరు జడ్జ్ చేయండి. ఇంతకుముందు మనం ఏదైతే వినేవారమో అది రాంగ్ అని, ఇప్పుడు రైట్ వింటున్నాము అని మీకు తెలుసు.

తండ్రి అర్థం చేయించారు, మీరందరూ సీతలు లేక భక్తురాళ్ళు. భక్తి ఫలాన్ని ఇచ్చేవారు రాముడు, భగవంతుడు. వారు, నేను ఫలాన్ని ఇవ్వడానికి వస్తాను అని అంటారు. మనం స్వర్గములో అపారమైన సుఖాన్ని అనుభవిస్తామని మీకు తెలుసు. ఆ సమయంలో మిగిలినవారంతా శాంతిధామములో ఉంటారు. శాంతి అయితే లభిస్తుంది కదా. అక్కడ విశ్వములో సుఖ-శాంతులు, పవిత్రత అన్నీ ఉన్నాయి. విశ్వములో ఎప్పుడైతే ఒకే ధర్మము ఉండేదో, అప్పుడే శాంతి ఉండేదని మీరు అర్థం చేయిస్తారు, అయినా కానీ అర్థం చేసుకోరు. ఏ ఒక్కరో కష్టం మీద నిలుస్తారు. చివరిలో చాలామంది వస్తారు. ఇంకెక్కడికి వెళ్తారు? దుకాణము ఇది ఒక్కటే. దుకాణదారుడి వద్ద మంచి సరుకు ఉంటే దానికి ఒకే రేటు ఉంటుంది. ఇది శివబాబా దుకాణము, వారు నిరాకారుడు. బ్రహ్మ కూడా తప్పకుండా కావాలి. మీరు

బ్రహ్మాకుమార-కుమారీలుగా పిలువబడతారు. శివకుమారీలుగానైతే పిలువబడలేరు. బ్రాహ్మణులు కూడా తప్పకుండా కావాలి. బ్రాహ్మణులుగా అవ్వకుండా దేవతలుగా ఎలా అవుతారు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. దేవతల వంటి గుణాలను స్వయంలో ధారణ చేయాలి. లోపల చెడు సంస్కారాలు ఏవైతే ఉన్నాయో, క్రోధము మొదలైన అలవాటులు ఏవైతే ఉన్నాయో, వాటిని వదలాలి. వికర్మాజీతులుగా అవ్వాలి, అందుకే ఇప్పుడు ఎటువంటి వికర్మలను చేయకూడదు.

2. వజ్ర సమానముగా శ్రేష్ఠముగా అయ్యేందుకు జ్ఞానామృతాన్ని త్రాగాలి మరియు త్రాగించాలి. కామ వికారముపై సంపూర్ణ విజయాన్ని పొందాలి. స్వయాన్ని సతోప్రధానముగా తయారుచేసుకోవాలి. స్మృతి బలముతో పాత లెక్కాచారాలన్నింటినీ సమాప్తం చేసుకోవాలి.

వరదానము:- బుద్ధిని నాది అన్న వలయం నుండి తొలగించి చిక్కుల నుండి ముక్తులుగా ఉండే అతీతమైన ట్రస్టీ భవ

బుద్ధి ఎక్కడైనా చిక్కులలోకి వచ్చినట్లయితే తప్పకుండా ఏదో ఒక నాది అనేది ఉందని భావించండి. ఎక్కడైతే నాది అనేది వస్తుందో, అక్కడ బుద్ధి భ్రమించింది అని అర్థము. గృహస్థులుగా అయ్యి ఆలోచించినట్లయితే గజిబిజి అయిపోతుంది, అందుకే పూర్తిగా అతీతముగా మరియు ట్రస్టీలుగా అవ్వండి. ఈ నా అనే భావన - నా పేరు పాడవుతుంది, నాకు నింద జరుగుతుంది... ఇలా ఆలోచించటమే చిక్కుకోవటము. అప్పుడిక ఎంతగా పరిష్కరించేందుకు ప్రయత్నించినా కానీ, అంతగా చిక్కుకుంటూ ఉంటారు, అందుకే ట్రస్టీగా అయ్యి ఈ చిక్కుల నుండి ముక్తులుగా అవ్వండి. భగవంతుని పిల్లలు ఎప్పుడూ చిక్కులలోకి రాలేరు.

స్లోగన్:- మీరు పెద్ద తండ్రి యొక్క పిల్లలు కావున మనస్సును చిన్నబుచ్చుకోకండి, అలాగే చిన్న విషయాలకు గాభరా పడకండి.